అఖండ మెజార్టీతో గెలిపించండి..

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీకి మద్దతుగా హుడా కాలనీలో ఆత్మీయ సమావేశం

ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీకి మద్దతుగా తీర్మానం చేసిన హుడా కాలనీవాసులు

మాదాపూర్, అక్టోబర్ 31: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా కాలనీ వాసులు మంగళవారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వాహించారు. ఈ సందర్భంగా హుడా కాలనీ వాసులు మాట్లాడుతూ ... రానున్న ఎన్నికల్లో మా పూర్తి మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీకేనని అన్నారు. శేరిలింగంపల్లిని అన్ని విధాల తీర్చిదిద్దిన ఘనత గాంధీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలు సుఖవంతమైన ప్రయాణాన్ని చేసేందుకు బస్తీలో, కాలనీలో మెరుగైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రజల సంక్షేమానికి నిరతంరం కృషి చేస్తు, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు గాంధీ అని అన్నారు. ఇప్పటి వరకు రూ. 9 వేల కోట్లతో శేరిలింగంపల్లిలో పలు అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని, ప్రజల కొరకు శ్రమించే నాయకుడు గాంధీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కాలనీ వాసులు తీర్మానం చేశారు. భారీ మెజార్టీతో శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని ముక్తకంఠంతో నినాదించారు. రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి తిరుగులేని మెజార్టీని అందిస్తామని హుడా కాలనీలో వాసులు పేర్కొన్నారు. దీనికి స్పందించిన బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ ప్రజలు అభివృద్ధికే పట్టంగడుతారని, తిరుగులేని మెజార్టీతో ప్రజల ముందుకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు నాపై చూపిన అభిమానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో శేరిలింగంపల్లిని రూ. 9 వేల కోట్ల వ్యయంతో అన్ని విధాల అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మూడోసారి గెలిపించినట్లయితే శేరిలింగంపల్లిని రెట్టింపు అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు, పార్టీ మహిళ సోదరీమణులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా పార్టీ శ్రేణుల ప్రచారం..

ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్

మియాపూర్, అక్టోబర్ 31 : శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేశ్‌గౌడ్‌లు తమ తమ డివిజన్‌లలో పార్టీ శ్రేణులతో మంగళవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన నెలకొంటున్నదని, బీఆర్ఎస్‌కే తమ ఓటుఉ అంటూ నినదిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమంలో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచారని, ప్రజలు ఓటుతో తమ మద్దతును తెలపాలని కార్పొరేటర్లు శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేశ్ గౌడ్, విప్‌కుమారుడు పృథ్వీ గాంధీలు కోరారు.

కారు గుర్తుకే ఓటేద్దాం.. గాంధీని భారీ మెజార్టీతో గెలిపిద్దాం..

కొండాపూర్, అక్టోబర్ 31 : కారు గుర్తుకే ఓటేద్దాం... అరెకపూడి గాంధీని భారీ మెజార్టీతో గెలిపిద్దామంటూ.. చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి మంగళవారం డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీకి మద్దతుగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల సంక్షేమం, అభివృద్ధిల కోసం నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, మరోసారి ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యేగా అరెకపూడి గాంధీని ముచ్చటగా మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పదవి కోసం ప్రతిపక్ష నాయకులు చెప్పే మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని, మంచి చేసే వాళ్ళను తప్పకుండా ఆదరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, విప్ కుమారుడు పృథ్వీ గాంధీ

చందానగర్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నా కార్పొరేటర్ మంజుల రెడ్డి

పీవోలు, ఏపీవోలకు తొలి దశ శిక్షణ..

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్‌వో శ్రీనివాసరెడ్డి

మియాపూర్, అక్టోబర్ 31 : ఈ నెల 30 జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో పోలింగ్ బూత్‌లలో విధులు నిర్వహించనున్న పీవోలు, ఏపీవోలకు తొలి దశ శిక్షణ కార్యక్రమం నారాయణమ్మ కళాశాలలో మంగళవారం జరిగింది. ఉదయం , మద్యాహ్నం రెండు దఫాలుగా నిర్వహించిన ఈ తొలి దశ శిక్షణ కార్యక్రమంలో 670 కి పైగా పీవోలు , ఏపీవోలు హాజరయ్యారు. జిల్లా ఎన్నికల అధికారుల ద్వారా నియామకమైన జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్లు పీవోలు, ఏపీవోఓలు డీఆర్‌సీలో ఎన్నికల సామాగ్రి స్వీకరణ, అనంతరం పోలింగ్ బూత్‌లలో పోలింగ్ సందర్భంగా చేపట్టవలసిన విధులను వివరించారు. ఈవీఎం, కంట్రోల్ యూనిట్ నిర్వహణ సహా పలు అంశాలపై థియరిటికల్‌గా అవగాహన కల్పించారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్‌వో) శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పీవోలు, ఏపీవోలు ఎన్నికల విధుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తతో ఉండాలన్నారు. ఉన్నత స్థాయికి సకాలంలో నివేదికల సమర్పణ, సమాచారం చేరవేత తదితర విధులను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఆర్‌వో శ్రీనివాస రెడ్డి సూచించారు. కాగా మద్యాహ్నం సెషన్‌లో ప్రత్యక్షంగా ఈవీఎంలను వీవీ ప్యాట్‌లతో పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌వోలు, పీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.

కొండాపూర్ బెటాలియన్‌లో 'ఓపెన్ హౌజ్'

కొండాపూర్ పోలీసు బెటాలియన్‌లో ఓపెన్ హౌజ్‌లో విద్యార్థులకు ఆయుధాల వివరాలను తెలియజేస్తున్న అధికారి

కొండాపూర్, అక్టోబర్ 31 : పోలీసు వారోత్సవాలలో భాగంగా కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో మంగళవారం బెటాలియన్ కమాండెంట్ సీ సన్నీ ఆధ్వర్యంలో ఓపెన్ హౌజ్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా పలు రకాల ఆయుధాలను ప్రదర్శనలో ఉంచినట్లు కమాండెంట్ సన్నీ తెలిపారు. కొండాపూర్‌లోని శ్రీనిధి, సంస్కృతి, కొలంబో పాఠశాలల విద్యార్థులు ఓపెన్ హౌజ్‌లో ప్రదర్శణలో ఉంచిన ఆయుధాలను తిలకించి, వాటి వివరాలను పోలీసు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థి దశ నుంచే పోలీసు శాఖ సేవలపై తగు అవగాహన కల్పించడం సంతోషంగా ఉందని కమాండెంట్ సన్నీ తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణలతో పాటు ప్రజల రక్షణ కోసం పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్ జయంతి

భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతిలను పురస్కరించుకుని మంగళవారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చందానగర్‌లోని న్యూ గుడ్ షెఫర్డ్ డఫ్ అండ్ డమ్ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, మిఠాయిలను పంపిణీ చేశారు.

– కొండాపూర్, అక్టోబర్ 31

నకిలీగోల్డ్‌తో సౌత్ ఇండియా జ్యువెలర్స్‌కు టోకరా

కుత్బుల్లాపూర్,అక్టోబర్31: పాత బంగారు గాజులు తీసుకొని..వాటి స్థానంలో కొత్త బంగారు గాజులను మార్పు చేసుకోగా అవి నకిలీవి అని సౌత్ ఇండియా జ్యువెల్లర్స్‌లో నకిలీగోల్డ్ ఆలస్యంగా గ్రహించారు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. సీఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. సుచిత్రలోని సౌత్ ఇండియా జ్యువెల్లర్స్ నవంబర్ 15న సుచిత్రలోని సౌత్ ఇండియా జ్యువెల్లర్ షాప్‌లో ఓ వ్యక్తి తన దగ్గర ఉన్న 91.6 మార్క్ ఉన్న 31 గ్రాముల బంగారు గాజుల స్థానంలో .. 27 గ్రాముల బంగారు గాజులను తీసుకొని వెళ్లాడు. అయితే స్థానికంగా ఉన్న బ్రాంచ్‌లో పూర్తిగా బంగారం తేల్చుకున్నాకే మార్చుకున్నారు. అదే బంగారు గాజులను బ్రాంచ్ ప్రధాన కార్యాలయానికి పంపించగా అది 1 గ్రాము విలువ కలిగిన నకిలీ గోల్డ్ అని ఆలస్యంగా నిర్ధారణ చేసుకున్నారు. దీంతో సుచిత్ర బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్‌చారి సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మోసానికి పాల్పడిన వ్యక్తి పాన్‌వడ్ విలేజ్, జల్వార్ జిల్లా, రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన మనీశ్ అలియాస్ దీపేశ్‌కుమార్ సోనీగా నకిలీ చిరునామాతో కూడిన వివరాలు ఉండడం శోచనీయం.

DOCUMENT LOST

I, G. PRAVEEN KUMAR, S/o. Mangapathi Rao, R/o. Flat No. 2007, 10th Floor, D-Block, Asian Sun City, Kothaguda, Hyderabad, 500084. I Lost Original Link Documents vide Registered Sale Deed Document No. 4027/2002 and Registered at R.O. Hyderabad, while I was travelling by Auto from Kothaguda towards Gachibowli on 18th October, 2023. If anybody found pls. Contact: **9393664558.**